## క్లుప్తంగా

### ఎన్నికల విధులు నిష్పక్షపాతంగా నిర్వర్తించాలి

కమలాపురం: ఎన్నికల విధులు నిష్పక్షపాతంగా నిర్వర్తించాలని ఆర్‌ఓ గణేష్ కుమార్ తెలిపారు. గురువారం స్థానిక జడ్పీ బాయ్స్ హైస్కూల్ లో ఎన్నికల విధుల్లో పాల్గొనే పీఓ, ఏపీఓలకు ఒక రోజు శిక్షణ నిచ్చారు. ఈ సందర్భంగా ఆర్‌ఓ మాట్లాడుతూ ఎన్నికల విధులు అప్రమత్తంగా, నిష్పక్షపాతంగా నిర్వర్తించాలన్నారు. ముఖ్యంగా ఏ పార్టీకి అనుకూలంగా ఉండకూడదన్నారు. పోలింగ్ రోజు ఇరు పార్టీల ఏజెంట్ల ముందు మాక్ పోలింగ్ నిర్వహించి తిరిగి రీ స్టార్ట్ చేయాలన్నారు. పోలింగ్ ముగిసే వరకు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్‌ఓ సుబ్రమణ్యం, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

### వరదనీటి కాలువలను వెంటనే పూర్తి చేయాలి

కడప కార్పొరేషన్: కడప నగరంలో వరద నీటిని తరలించేందుకు నిర్మిస్తున్న కాలువలను వెంటనే పూర్తి చేయాలని నగరపాలక కమిషనర్ జీఎస్ఎస్ ప్రవీణ్‌చంద్ ఆదేశించారు. గురువారం ఆయన గురుకుల్ విద్యాపీఠ్, జిల్లా కోర్టు, మహాప్రస్థానం, ఎర్రముక్కపల్లె, పాతబస్టాండు, ఎస్‌బీఐ కాలనీ ప్రాంతాల్లో జరుగుతున్న వరదనీటి కాలువ నిర్మాణాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. ఎర్రముక్కపల్లె జంక్షన్‌ను డిజైన్ ప్రకారం పూర్తి చేయాలన్నారు. పాతబస్టాండు జంక్షన్ డిజైన్ మళ్లీ తయారు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నగరపాలక ఇంజినీరింగ్ అధికారులు, ఆర్అండ్‌బి అధికారులు పాల్గొన్నారు.

### అన్నదానం

కడప కార్పొరేషన్: కడప నగరంలోని 15వ డివిజన్ పుట్లంపల్లిలోని సాయి బాబా ఆలయంలో స్థానిక కార్పొరేటర్ కె. లక్ష్మీదేవి ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేయర్ సురేష్ బాబు, డిప్యూటీ సీఎం అంజద్‌బాషా ముఖ్య అతిథిగా హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు మెంబర్ యానాదయ్య పాల్గొన్నారు.

# కడప నగరం.. సర్వాంగ సుందరం

- రోడ్ల విస్తరణతోపాటు కూడళ్లు అభివృద్ధి
- వినోదం కోసం పార్కులు, విజ్ఞానం కోసం లైబ్రరీల ఏర్పాటు
- అర్బన్ హెల్త్ సెంటర్లు అందుబాటులోకి..
- మెరుగైన వైద్యం కోసం సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు ఏర్పాటు

కడప ఎడ్యుకేషన్: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక కడప నగరం అభివృద్ధి పథంలో నడుస్తోంది. నగరంలో రహదారులు విస్తరణతోపాటు కూడళ్ల ఏర్పాటులో మరింత నూతన శోభ సంతరించుకుంది. వీటితోపాటు నగరవాసులకు వినోదం కోసం నగరంలోని పలు ప్రాంతాల్లో పార్కులను అభివృద్ధి చేసి నగర ప్రజలకు, చిన్నారులకు వినోదాన్ని దగ్గర చేసింది. అంతేకాకుండా నగరంలో వచ్చే చెత్తను కూడా గార్బేజ్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్లకు తరలించి శుభ్రంగా ఉంచుతున్నారు. నగరంలోని విద్యార్థుల విజ్ఞాన కోసం పలు లైబ్రరీలను ఏర్పాటు చేశారు. అలాగే నగరవాసుల వైద్య సేవల కోసం ప్రత్యేకంగా అర్బన్ హెల్త్ సెంటర్లను ఏర్పాటు చేసి వైద్య సేవలందిస్తున్నారు. విద్యార్థులు పాఠశాలల్లో చదువుకునేందుకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నాడు– నేడు కింద కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అభివృద్ధి చేశారు. యువత ఆటల్లో రాణించే విధంగా స్టేడియంలను ఏర్పాటుచేశారు. కడప పరిధిలో వైవీయూను మరింత అభివృద్ధి చేశారు. ఆర్కిటెక్చర్ యూనివర్సిటీ ఏర్పాటు చేసి విద్యను మరింత చేరువ చేశారు. ఇలా కడప నియోజకవర్గాన్ని.. చుట్టుపక్కల ప్రాంతాలను అన్ని రకాలుగా అభివృద్ధి చేసి నగరవాసులు సగర్వంగా తలెత్తుకునేలా ఈ ప్రభుత్వం చేసింది.



నగరంలో ఏర్పాటు చేసిన జిమ్



రిమ్స్ వద్ద ఏర్పాటు చేసిన ప్రభుత్వ సూపర్ స్పెషాలిటి ఆసుపత్రి




కడప నగరంలో సుందరంగా తయారైన రాజీవ్‌పార్కు

### పార్కుల అభివృద్ధి..

నగర వాసులకు వినోదం కోసం రూ. 10.50 కోట్లతో 9 పార్కులను అభివృద్ధి చేశారు. ఇందులో ముఖ్యంగా రాజీవ్‌మార్గ్ రోడ్డు, రాజీవ్ పార్కు, నెహ్రూ పార్కులు నిత్యం జనాలతో కిటకిటలాడుతూనే ఉంటాయి. అలాగే మిగతా పార్కుల ద్వారా పిల్లలకు కావాల్సిన వినోదం అందుతోంది.

### మెడికల్ హబ్‌గా కడప...

ప్రభుత్వం జిల్లా ప్రజలకు సూపర్ స్పెషాలిటి వైద్య సేవలందిస్తోంది. నగర శివార్లలోని రిమ్స్ ప్రాంగణంలో రూ. 272.81 కోట్లతో సూపర్ స్పెషాలిటీ వైద్యశాల, కేన్సర్ ఆసుపత్రి, మానసిక వైద్యశాల ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా ఏపీ మెడికల్ సర్వీసెస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా రూ. 125 కోట్లతో 452 పడకల సూపర్ స్పెషాలిటీ విభాగం, మరో రూ. 40.81 కోట్లతో 100 పడకల మానసిక వైద్యశాల, అలాగే రూ. 107 కోట్లలో 100 పడకల కేన్సర్ ఆసుపత్రిని నిర్మించారు.



### కార్పొరేట్‌కు దీటుగా..

కడప నియోజకవర్గంలో నాడు– నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలను మార్చారు. ఇందులో భాగంగా మొదటి విడతలో రూ. 16.51 కోట్లు ఖర్చు చేసి 40 ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేశారు. కార్పొరేట్‌కు దీటుగా రూపొందించారు. నాడు– నేడు రెండవ విడత కింద నియోజకవర్గంలో 83 పాఠశాలలకు, రెండు కళాశాలలకు రూ. 23.24 కోట్లు కేటాయించారు. ఇందులో ఇప్పటి వరకు రూ. 12.31 కోట్లు ఖర్చు చేసి పలు అభివృద్ధి పనులు చేశారు. ఇలా రూ. కోట్లు ఖర్చు చేసి కడప నగరాన్ని సుందరనగరంగా తీర్చిదిద్దారు.



### రోడ్ల విస్తరణ.. సర్కిళ్లకు కళ

కడప నగరంలో రూ. 450 కోట్లతో రోడ్ల విస్తరణతో (రోడ్ల విస్తరణలో నష్టపోయిన బాధితులకు నష్టపరిహారంతోపాటు) పాటు పలు కూడళ్లను కూడా అభివృద్ధి చేశారు. రోడ్ల విస్తరణతో వాహనాల రాకపోకలకు సౌకర్యవంతంగా మారింది.ట్రాఫిక్ సమస్య తీరింది. రోడ్ల విస్తరణలో భాగంగా కోటిరెడ్డి సర్కిల్, అన్నమయ్య సర్కిల్, కృష్ణా సర్కిల్, మాసాపేట సర్కిల్, వైజంక్షన్‌లతోపాటు పలు జంక్షన్‌లను ఏర్పాటు చేశారు. విద్యుత్ దీప వెలుగులతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఇవి ప్రజలకు విశేషంగా ఆకట్టుకుంటున్నాయి.



### హెల్త్ సెంటర్లు...



నగరవాసుల ఆరోగ్యం పట్ల అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. ఇందుకోసం రూ.13 కోట్లు ఖర్చుచేసి నగరంలో 113 అర్బన్ హెల్త్ సెంటర్లను ఏర్పాటు చేసి మెరుగైన వైద్యం అందజేస్తున్నారు.

### ఇండోర్ స్టేడియం...



నగరంలోని పిల్లలకు ఆటల కోసం కోటి రూపాయలతో ఇండోర్ స్టేడియాన్ని ఏర్పాటు చేశారు. అలాగే రూ. 40 లక్షలతో అల్ట్రామల్టీ జిమ్ సెంటర్‌ను, మరో రూ.30 లక్షలతో బాస్కెల్‌బాల్ కోర్టు ఏర్పాటు చేశారు. అలాగే రూ.2 కోట్లతో డీఎస్ఏ క్రీడా మైదానాన్ని, గ్యాలరీ, స్కేటింగ్ రింగ్ పనులను చేస్తున్నారు.

### గ్రంథాలయ ఆధునీకరణకు..

నగరంలోని సీపీ బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం విస్తరణ, ఆధునీకరణ కోసం ప్రభుత్వం రూ. 6 కోట్లు కేటాయించింది. త్వరలో ఈ అభివృద్ధి పనులను చేపట్టనున్నారు. నగరంలో సెంట్రల్ లైబ్రరీతోపాటు మహిళా లైబ్రరీ, చిల్డ్రన్స్ లైబ్రరీ, జనరల్ లైబ్రరీ అందుబాటులో ఉన్నాయి.

### రూ. 3 కోట్లతో ..

వీధుల్లో వేసే చెత్తాచెదారాన్ని తరలించేందుకు రూ. 3 కోట్లతో ఆరు గార్బెజ్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్‌లను ఏర్పాటు చేశారు.

### బుగ్గవంక ప్రహరీ కోసం...

రూ. 6 కోట్లతో బుగ్గవంక అప్రోచ్ రోడ్డుతోపాటు బుగ్గవంక ప్రహరీని నిర్మించారు.

---

### ఎన్నికల ప్రచారానికి కదిలిన ఎన్‌ఆర్‌ఐలు



ఎన్నికల ప్రచారానికి నెల్లూరుకు బయలుదేరుతున్న ప్రవాసాంధ్రులు

కడప కార్పొరేషన్: రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేసేందుకు ఎన్‌ఆర్‌ఐలు ఎన్నికల ప్రచారానికి కదిలివచ్చారు. వైఎస్సార్‌సీపీ గ్లోబల్ కన్వీనర్ మేడపాటి వెంకట్ ఆధ్వర్యంలో వివిధ దేశాలకు చెందిన ప్రవాసాంధ్రులు రాష్ట్రానికి వచ్చారు. గల్ఫ్ దేశాలు కువైట్, దుబాయ్, బెహ్రాయిన్, సౌదీ అరేబియా నుంచి సుమారు 200 మంది రాష్ట్రానికి వచ్చారు. గురువారం సాయంత్రం వారు విజయవాడ నుంచి పొట్టిశ్రీరాములు నెల్లూరు, వైఎస్సార్ జిల్లాలకు బస్సుల్లో బయలుదేరారు. ఈ సందర్భంగా గల్ఫ్ కన్వీనర్ ఇలియాస్ బి.హెచ్ మాట్లాడుతూ జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నదే తమ అందరి లక్ష్యమన్నారు. ఏపీకి వచ్చిన ప్రవాసాంధ్రుల్లో గల్ఫ్ కో కన్వీనర్ గోవిందు నాగరాజు, కో కన్వీనర్లు మద్రి కళ్యాణ్, షా హుస్సేన్, గవర్నింగ్ కౌన్సిల్ సభ్యులు షేక్ గఫార్, షేక్ రహమతుల్లా, వి. పి. రామచంద్ర రెడ్డి, అఫ్సర్ అలీ, బీసీ సభ్యుడు షేక్ అల్తాఫ్ ఉన్నారు.

### బ్రదర్ అనిల్‌కు ఓట్లు అడిగే అర్హత లేదు

కడప కార్పొరేషన్: రాష్ట్రంలోని క్రిష్టియన్ మైనార్టీలను ఓట్లు అడిగే నైతిక అర్హత బ్రదర్ అనిల్‌కుమార్‌కు లేదని మాజీ కాంగ్రెస్ నేత, వైఎస్సార్‌సీపీ నాయకులు బండి జకరయ్య అన్నారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌కు ఎందుకు ఓటేయాలో బ్రదర్ అనిల్ చెప్పాలన్నారు. టీడీపీ, బీజేపీ, జనసేనలతో కుమ్మక్కై కాంగ్రెస్ టికెట్లను అమ్ముకుంటున్నారని ఆరోపించారు. బ్రాహ్మణ కుటుంబం నుంచి వచ్చిన బ్రదర్ అనిల్ నిజమైన క్రిష్టియన్ కాదన్నారు.

**కడప టీడీపీ అభ్యర్థి దళిత వ్యతిరేకి**

మాజీ జిల్లా అధికార ప్రతినిధి బూసిపాటి కిషోర్ మాట్లాడుతూ కడప అసెంబ్లీకి టీడీపీ తరుపున పోటీ చేస్తున్న మాధవీరెడ్డి, ఆమె భర్త శ్రీనివాసులరెడ్డి దళిత వ్యతిరేకులన్నారు. ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా కడపలో అంజద్‌బాషా 50వేల మెజార్టీతో గెలుపొందుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు పి. సంపత్, జ్యోతి పాల్గొన్నారు.

### 60 కుటుంబాలు వైఎస్ఆర్‌సీపీలో చేరిక

వీరపునాయునిపల్లె: మండలంలోని యు. వెంకటాపురం గ్రామంలో ఉరుటూరు గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు తిరుమల్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం 60 కుటుంబాలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరాయి. వీరికి పుణ్యభూమి చారిటబుల్ ట్రస్టు అధినేత సాయినాథ్ శర్మ పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డిని, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఊరూ..వాడా ప్రచార హోరు

కడప కార్పొరేషన్: ప్రజలకు మంచి చేసే ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఉప ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ కడప అసెంబ్లీ అభ్యర్థి అంజద్‌బాషా అన్నారు. గురువారం ఉదయం 13వ డివిజన్‌లో ఆర్టీసీ చైర్మెన్ ఏ. మల్లికార్జునరెడ్డితో కలిసి పటేల్ రోడ్డు, అరవిందనగర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సాయంత్రం 30వ డివిజన్‌లోని తులశమ్మ హాస్పిటల్ వీధి, నాగరాజుపేటల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అంజద్‌బాషా మాట్లాడుతూ చంద్రబాబును నమ్మి ఓటేస్తే ఇప్పుడు వస్తున్న ఏ పథకాలు అందవని హెచ్చరించారు. ప్రజలు రెండు ఓట్లు వైఎస్సార్‌సీపీ ఫ్యాన్ గుర్తుపై వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా వైఎస్ అవినాష్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో 13వ డివిజన్ కార్పొరేటర్ రామలక్ష్మణ్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు పి. జయచంద్రారెడ్డి, ఏ. బాలక్రిష్ణారెడ్డి, బంగారు నాగయ్య, షఫీవుల్లా, వేణుగోపాల్ నాయక్, సీహెచ్ వినోద్, రత్నకుమారి, సునీత పాల్గొన్నారు.

**బాబును ప్రజలు విశ్వసించడం లేదు– మేయర్**

చంద్రబాబును ప్రజలు విశ్వసించడం లేదని నగర మేయర్ కె. సురేష్‌బాబు అన్నారు. గురువారం సాయంత్రం ఆయన 2వ డివిజన్‌లోని చలమారెడ్డిపల్లెలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు యానాదయ్య, 2వ డివిజన్ కార్పొరేటర్ ఎం. సుబ్బారెడ్డి, పార్టీ నాయకులు ఎం. రాజగోపాల్‌రెడ్డి, ఏ. బాలక్రిష్ణారెడ్డి, బాలకొండయ్య తదితరులు పాల్గొన్నారు.

**జగనన్న సీఎం అయితే భావితరాలకు భరోసా**

జగనన్న మళ్లీ సీఎం అయితే భావితరాలకు భరోసా ఉంటుందని ఉప ముఖ్యమంత్రి అంజద్‌బాషా సతీమణి ఫాతిమా అన్నారు. గురువారం సాయంత్రం 5వ డివిజన్‌లోని అశోక్ నగర్‌లో స్థానిక కార్పొరేటర్ బండి జయమ్మ, మాజీ కార్పొరేటర్ బండి ప్రసాద్‌లతో కలిసి ప్రచారం నిర్వహించారు. నాయకులు మదన్‌మోహన్‌రెడ్డి, డేనియల్, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

- 20 వ డివిజన్‌లో కార్పొరేటర్ వై. మాధవి, డివిజన్ ఇన్‌చార్జి శ్రీరంజన్‌రెడ్డిలతో కలిసి పార్టీ నగర అధ్యక్షుడు ఎస్. సుబ్బారెడ్డి, బీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు బంగారు నాగయ్య యాదవ్ మారుతీనగర్‌లో ప్రచారం నిర్వహించారు.
- 28వ డివిజన్‌లోని బుచ్చర్ వీధి, మేకలదొడ్డి ప్రాంతాల్లో కార్పొరేటర్ అరీఫుల్లా బాషా ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మహిళా నేతలు వెంకట సుజిత, స్థానిక నాయకులు పాల్గొన్నారు.
- 7వ డివిజన్‌లో మాజీ మున్సిపల్ చైర్మెన్ హరీంద్రనాథ్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. నాయకులు తోటక్రిష్ణ, కోలాకొండయ్య, శివకేశవ, దాసరి శివప్రసాద్, రెడ్డి ప్రసాద్, కిరణ్, రామక్రిష్ణ, మస్తాన్‌రావు, ఉమేష్, సాయిపేట శ్రీను, ఏ. వెంకటేశ్వర్లు, పత్తిరాజేశ్వరి, స్వర్ణకుమారి, ఉమామహేశ్వరి, మల్లీశ్వరి, పద్మ పాల్గొన్నారు.



కడప కార్పొరేషన్ : 13వ డివిజన్‌లో ప్రచారం నిర్వహిస్తున్న డిప్యూటీ సీఎం అంజద్‌బాషా, ఆర్టీసీ చైర్మన్ అబ్బిరెడ్డి మల్లికార్జునరెడ్డి



చెన్నూరు: రాచిన్నాయపల్లెలో కూలీలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి



కడప కార్పొరేషన్ 2వ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న మేయర్ సురేష్ బాబు తదితరులు



కడప కార్పొరేషన్ 20వ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న ఎస్. సుబ్బారెడ్డి, కార్పొరేటర్ మాధవి



అశోక్ నగర్‌లో ప్రచారం చేస్తున్న అంజద్‌బాషా సతీమణి ఫాతిమా, కార్పొరేటర్ బండి జయమ్మ



చింతకొమ్మదిన్నె: ప్రచారం నిర్వహిస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు నరేన్ రామాంజులు రెడ్డి



వీరపునాయునిపల్లె: తంగెడుపల్లెలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి



కడప కార్పొరేషన్ : 28వ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ అరీఫుల్లా బాషా

చెన్నూరు : మరోమారు ముఖ్యమంత్రిగా జగన్‌కు అవకాశం కల్పిస్తే రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడిన వారమవుతామని ఎమ్మెల్యే పోచంరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి అన్నారు. గురువారం ఉదయం ఆయన ఉప్పరపల్లె, శివాలపల్లె, చెన్నూరు, ముండ్లపల్లె, రాచినాయపల్లె, రామనపల్లి, కొండపేట, బలసింగనపల్లె, కొక్కరాయపల్లె పరిధిలోని ఉపాధి కూలీల వద్దకు వెళ్లి వారితో ముఖాముఖి మాట్లాడి వైఎస్సార్ సీపీకి ఓటు వేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షులు టీటీడీ బోర్డు మెంబర్ మాసీమ బాబు, గుమ్మా రాజేంద్రప్రసాద్‌రెడ్డి, జెడ్పీటీసీ దిలీప్‌రెడ్డి, ముదిరెడ్డి సుబ్బారెడ్డి, ఎంపీటీసీ ఎర్ర సాని నిరంజన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ నరసయ్య, నవనీశ్వర్ రెడ్డి, కొండారెడ్డి, ఓబుల్ రెడ్డి, దుంప నాగిరెడ్డి, సర్పంచ్ తుంగ చంద్రశేఖర్ యాదవ్, భాస్కర్ రెడ్డి, రఘురాం రెడ్డి, సొంతం నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వీరపునాయునిపల్లె: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ప్రకటించిన మేనిఫెస్టో నమ్మకానికి ప్రతిరూపం అని కమలాపురం ఎమ్మెల్యే పోచంరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి అన్నారు. గురువారం ఆయన మండలంలోని తంగెడుపల్లె గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రఘునాథరెడ్డి, రాష్ట్ర మైనింగ్ డైరెక్టర్ వీరప్రతాప్‌రెడ్డి, మండల పరిశీలకుడు రాజుపాలెం జగన్‌రెడ్డి, ఎంపీటీసీ సావిత్రమ్మ, సర్పంచు స్వర్ణలత, స్థానిక నాయకులు శంకర్ రెడ్డి, వీరభద్రారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, మహానందరెడ్డి, రామాంజనేయులు, సూర్యనారాయణరెడ్డి, శ్రీనివాసులు, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చింతకొమ్మదిన్నె : సీకే దిన్నె జెడ్పీటీసీ సభ్యుడు పి. నరేన్ రామాంజులు రెడ్డి గురువారం ప్రచారం చేపట్టారు. డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి, కమల్కూరు శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో నగరంలోని 18వ డివిజన్ పరిధిలో గల బయనపల్లి స్వామి నగర్, జేవీ నగర్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రతి ఒక్కరు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి కమలాపురం ఎమ్మెల్యేగా రవీంద్రనాథ్ రెడ్డిని, కడప ఎంపీగా వైఎస్ అవినాష్ రెడ్డిని గెలిపించాలని కోరారు.

- ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గుడా ప్రభాకర్ రెడ్డి, మాజీ మండల కన్వీనర్ గుత్తిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు గజ్జల సుధాకర్ రెడ్డి, ఏపీ ఈడిగ కార్పొరేషన్ డైరెక్టర్ కృష్ణయ్య, సర్పంచులు మల్లికార్జున యాదవ్, వర్తి రెడ్డి సురేంద్ర రెడ్డి, ఎంపీటీసీలు నారే నాగరాజు, ప్రసాద్ రెడ్డి, పార్టీ ముఖ్య నాయకులు గువ్వల రామచంద్రారెడ్డి, కమలాపురి సుబ్బారెడ్డి పాల్గొన్నారు.
- దివంగత కడప మార్కెట్ యార్డ్ చైర్మన్ బాలమల్లారెడ్డి ఇంటి వద్ద వైఎస్ సుధీకర్‌రెడ్డి, వైఎస్ రవీంద్రనాథ్‌రెడ్డి ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు.

### ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయండి



ప్రచారం చేస్తున్న డాక్టర్ రమ్యతారెడ్డి

పెండ్లిమర్రి: ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి కుమార్తె డాక్టర్ రమ్యతారెడ్డి, అల్లుడు డాక్టర్ విజయభాస్కర్‌రెడ్డిలు గురువారం సమైఖ్య నగర్, పెండ్లిమర్రి, యాదవాపురం, కొత్తపల్లె, చెర్లోపల్లె, దాసరిపల్లె, భైరవ గుట్ట, ద్వారకానగర్‌లో ప్రచారం చేశారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. జెడ్పీ వైస్ చైర్మన్ బాలయ్య, మండల కన్వీనర్ చంద్రారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి శివశంకర్‌రెడ్డి, ఎంపీపీ వరలక్ష్మి, రమణారెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డి, నాగేంద్రారెడ్డి, నాగమల్లారెడ్డి పాల్గొన్నారు.

### జగనన్నను ఆశీర్వదించండి



వల్లూరు: బాలుగారిపల్లెలో ప్రచారంలో ఆర్టీసీ చైర్మెన్ అబ్బిరెడ్డి మల్లికార్జునరెడ్డి

వల్లూరు: జగనన్నను మళ్లీ ఆశీర్వదించాలని ఆర్టీసీ రాష్ట్ర చైర్మెన్ అబ్బిరెడ్డి మల్లికార్జునరెడ్డి పిలుపునిచ్చారు. వల్లూరు పరిధిలోని బాలుగారిపల్లె, బాలుగారిపల్లె ఎస్సీ కాలనీల్లో గురువారం ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ మండల కన్వీనర్ అబ్బిరెడ్డి వీరారెడ్డి, జడ్పీటీసీ వెంకట సుబ్బయ్య, సర్పంచ్ శ్రీనివాసులు రెడ్డి, గుర్రంపాటి సుబ్బారెడ్డి, అమర్‌నాథరెడ్డి, విశ్వనాథరెడ్డి, భాస్కర్ రెడ్డి, నందిమండల మోహన్ రెడ్డి, ప్రవీణ్ కుమార్ రెడ్డి, సుబ్బారెడ్డి, వీరారెడ్డి, కిషోర్ కుమార్, ఎంపీటీసీలు గంగయ్య పాల్గొన్నారు.



అంబవరంలో పార్టీలో చేరిన వారితో ఆర్టీసీ చైర్మన్ అబ్బిరెడ్డి మల్లికార్జునరెడ్డి

# సంక్షేమ ప్రదాతను మరోసారి సీఎం చేద్దాం

కమలాపురం: వైఎస్సార్ సీపీ పాలనలో సంక్షేమ పథకాలు అందించి సంక్షేమ ప్రదాతగా నిలిచిన సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మరో సారి సీఎం చేసుకుందామని ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి సోదరి శ్వేతారెడ్డి, డాక్టర్ నూరీ పర్వీన్ తెలిపారు. గురువారం శ్వేతారెడ్డి, గండ్లూరు వీరశివారెడ్డి, తేజా, పద్మ, వైఎస్సార్ సీపీ నాయకులతో కలిసి క్రాస్ రోడ్డు నుంచి పైడిమాను కాలనీ, శ్రీనగర్ కాలనీ, అప్పాయపల్లె, పోలీస్ లైన్ తదితర కాలనీల్లో ఇంటింటికి తిరిగి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. అలాగే డాక్టర్ నూరీ పరివ్‌న్ బీడి కాలనీ, సొసైటీ కాలనీ, దర్గా వీధి తదితర కాలనీల్లో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. కమలాపురంలో ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి సోదరి శ్వేతారెడ్డి, పార్టీ మైనార్టీసెల్ వైస్ చైర్మన్ ఇస్మాయిల్ తదితరులు ప్రచారం చేశారు. కార్యక్రమంలో సంబటూరు ప్రసాద్‌రెడ్డి, ఉత్తమారెడ్డి, రాజుపాళెం సుబ్బారెడ్డి, మారుజోళ్ల శ్రీనివాసరెడ్డి, గంగాధర్ రెడ్డి, ఎస్‌సీ పుల్లారెడ్డి, వంశీధర్ రెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి, నిఖిల్‌రెడ్డి, కొండారెడ్డి, సాదిక్, ఇస్మాయిల్, ఇర్ఫాన్, జిలానీ బాషా, గౌస్ మున్నా, దేవదానం, మస్తానయ్య, విజయేంద్రారెడ్డి, సుబ్బన్న, జెట్టి నగేష్, తదితరులు పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న శ్వేతారెడ్డి, నాయకులు



కమలాపురంలో ప్రచారం చేస్తున్న శ్వేతారెడ్డి, ఇస్మాయిల్ సాహెబ్

# అభివృద్ధి, సంక్షేమానికి పట్టం కట్టండి

చెన్నూరు : అభివృద్ధి, సంక్షేమానికి పట్టం కట్టాలని ఎమ్మెల్యే పోచం రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి సతీమణి పోచం రెడ్డి అరుణమ్మ అన్నారు. గురువారం ఆమె తన కోడలు నవ్యతేజతో కలిసి చెన్నూరులోని కొత్త రోడ్డు, శ్రీ రామ్ నగర్, రాజుల కాలనీ, సరస్వతి నగర్, లక్ష్మీ నగర్‌లలో వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికి వెళ్లి ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి, ఎంపీ అవినాష్ రెడ్డిలను ఆదరించి ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె ఓటర్లను అభ్యర్థించారు. అదేవిధంగా మండలంలోని ముండ్ల పల్లె గ్రామంలో వైఎస్ఆర్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మా రాజేంద్ర ప్రసాద్ రెడ్డి, ముండ్ల లావణ్య, జనార్దన్ రెడ్డి, జిలాని, నాయకులు, కార్యకర్తలతో కలసి ఇంటింటికి వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డిని, ఎంపీ అవినాష్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ జీఎస్ భాస్కర్ రెడ్డి, జెడ్పీటీసీ దిలీప్ రెడ్డి, ఆర్‌వీఎస్ఆర్, రామ సుబ్బారెడ్డి, ఆర్ఎస్ఆర్, ముదిరెడ్డి సుబ్బారెడ్డి, శ్రీలక్ష్మి, పుత్త వేణుగోపాల్ రెడ్డి, రఘురాం రెడ్డి, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



చెన్నూరు శ్రీరామ్‌నగర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న అరుణమ్మ